


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 23 మార్చి 2025 5 పేజీలు




# భానుడి భగభగ...

# జీవాల విలవిల..!



- మూగ జీవాల రోదన
- చెరువుల్లో నీరంతా ఖాళీ
- పెరుగుతున్న ఎండ వేడిమి
- పశుపక్ష్యాదుల దాహార్తికి కష్టం
- చల్లని పానీయాల వైపు జనం మొగ్గు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మార్చి నెలలోనే ఎండను తాళలేక మూగజీవాలు పడుతున్న రోదన చూడలేక ఉంది. నీరు లభ్యం కాక గొంతెండి పరితపిస్తున్నాయి. మండల సమీపంలోని అంతరగంగ కొండపై ఉన్న కోతులు, వీధిలో తిరిగే కుక్కలు, పశుపక్ష్యాదులు, తదితర మూగ జీవులు ఇండ్లలోకి, వీధుల్లోకి వెళ్లి దాహం తీర్చుకుంటు న్నాయి. మూగజీవుల కష్టాన్ని గుర్తించి నీటి కుంటలను తవ్వించి అందులో నీరు వదిలి పశుపక్ష్యాదులకు, తదితర జీవాలకు తాగునీటిని ప్రభుత్వం అందించే సౌలభ్యం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.





2లో...

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలు పరిశీలించిన పోలీస్ కమీషనర్



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పదవ తరగతి పరీక్షలకు సంబంధించి నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ జిల్లా కేంద్రం లోని పరీక్షలు జరుగుతున్న SFS స్కూల్ ల పరీక్ష కేంద్రాలు సందర్శించి పరీక్షా సరళి పరిశీలించారు.పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎక్కడ కూడా లోపాలు (మిగతా 2లో)

## గర్భస్థ లింగ నిర్ధారణ

## పరీక్ష చట్టం కఠినంగా అమలు చేయాలి

- కఠిన నిబంధనలు అమలు అయ్యేలా చూడాలి
- జిల్లా జడ్జ్ వరప్రసాదరావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా చట్టంలో గల నిబంధనలు అమలు జరిగేలా పర్యవేక్షించాలి.ఈ చట్టం లోని నిబంధనలు పాటించని స్కానింగ్ కేంద్రాల పట్ల కఠిన వైఖరితో తగు చర్యలు చేపట్టాలని జిల్లా జడ్జ్ వరప్ర సాదరావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి.పి. ఎన్.డి.టి.( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా ) చట్టం అమలు కోసం జిల్లా మల్టి మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించబడినది. ఇట్టి సమావేశంలో జిలా జడ్జ్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల్లో రికార్డులు ,రిజిష్టర్ ల నిర్వహణ పకడ్బందీగా ఉండేటట్లు చూడాలి. కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలను తరచుగా వైద్య శాఖ అధికారులు తనిఖీలు చేస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న స్కానింగ్ కేంద్రాల పై తీవ్రమైన చర్యలు చేపట్టాలని, నిబంధనలు పాటించని కేంద్రాల గుర్తింపు రద్దు చేయాలని సూచించారు . ఇట్టి సమావేశం అనంతరం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయకూడదు, ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా ఉంటే వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని తెలిపారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు (మిగతా 2లో)

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య ఆర్మూర్**

ఆర్మూర్ మండలం పెర్కిట్ లో గల ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్, మహాత్మా జ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉర్దూ మీడియం స్కూల్ లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందు బాటులో ఉన్నాయా అని పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించి క్లాసులను పరిశీలించారు. విద్యార్థినుల విద్యావిషయక సామర్థ్యాన్ని (మిగతా 2లో)



# భగత్ సింగ్ 94వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య మోర్తాడ్**

మోర్తాడ్ మండల కేంద్రంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా పి వై ఎల్ ఆధ్వర్యంలో వాల్పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా నాయకులు దయాల్ సింగ్ నాయకత్వంలో శనివారం వాల్పోస్టర్ ను విడుదల చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విడుదల చేసిన ప్రకటనలో తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరుల్లో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు, ఒక ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నారని తెలిపారు. భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను జోడించి విశ్లేషించిన మహా మేధావుల జ్ఞానాన్ని దేశం కోల్పోయిందని వివరించారు. పి డి ఎస్ యు, పి వై ఎల్, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు



భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రకటనలు తెలిపారు. సామ్రాజ్య వాదానికి, పెట్టుబడిదారీ విదానానికి, కులతత్వానికి, మతతత్వానికి, వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ స్ఫూర్తిదాయకమని స్పష్టం చేశారు. నేడు భారతదేశంలో ఒకే జాతి, ఒకే మతం, ఒకే భాష, అంటూ ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన సాగిస్తున్నదని అన్నారు. పార్లమెంటు విధివిధానాలను, అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా, ఏకపక్షంగా బిల్లు ఆమోదింప చేసుకుంటూన్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తున్నారని ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా యూనివర్సిటీల్లో నూతన ముసాయిదాలను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తున్నారని అన్నారు. నేటి విద్యార్థి యువత, భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి, వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు అరవింద్ సింగ్, నందిరి కౌర్, పర్వీందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం

## - బీర్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య. బీర్కూర్**

అసత్య ప్రచారాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని బీర్కూరు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ దామరంచ గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకుడు ఇక్బాల్ అనారోగ్యం బారిన పడి చనిపోతే దానికి కారణం పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్టులు బిల్లులు ఆపడం అనే అసత్య ఆరోపణని ప్రచారం చేస్తూ మండల మాజీ ప్రజాప్రతినిధి తిరుగుతున్నారని, తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. గత 40 సంవత్సరాల రాజకీయంలో మా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తప్ప ఎవరిని ఇబ్బంది పెట్టే వ్యక్తిత్వం



కాదని ఆయన పై అసత్య ప్రచారాలు చెబుతూ కాలం వెళ్ళదీస్తున్నారని గతంలో మా నాయకుడి వెంటనే ఉండి లబ్ధి పొంది, మా నాయకుడి ద్వారానే నీకు అన్ని రంగాలలో పైకి తీసుకువచ్చిన ఆయన పైనే అబండాలు వేయడం నీ వక్రబుద్ధికి నిదర్శనమని వారు తెలియజేశారు. మండలంలో సీనియర్ నాయకుడు మరణిస్తే సంతాపం తెలపకుండా రాజకీయ రంగు పులిమి శవరాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నావని తెలిపారు. నువ్వు మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోకపోతే మండలంలో నువ్వు తిరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని, భవిష్యత్తులో బీర్కూరు మండలంలో తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. గతంలో ఎన్నో కోట్ల అభివృద్ధి పనులను ఆయన ద్వారా నిర్వహించి ఇప్పుడు అడ్డుకుంటున్నాడని చెప్పడం హాస్యాస్పదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు విజయ్ ప్రకాష్, మాజీ ఎంపిటిసి సందీప్ పటేల్, మాజీ కోఆప్షన్ ఆరిఫ్, మండల కాంగ్రెస్ నాయకులు శశికాంత్, సానేపు గంగారం, గంగాధర్, కొరిమేరఘు, రాజు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం..రైతన్న కష్టం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం పలు గ్రామాలలో నష్టపోయిన పంటలు రాజంపేట, ఆరేపల్లి, బసవన్నపల్లి, అరగొండ గ్రామాల్లో శుక్రవారం కురిసిన వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న పంటలను సంబంధిత క్లస్టర్ ఏఈవోలు పరిశీలించారు. వరుసగా కురిసిన వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు.రాజంపేట మండలంలో మొత్తం 26 ఎకరాల మొక్కజొన్న పంట నష్టపోయిందని ప్రాథమిక అంచనా వేయబడింది. ఈ పరిస్థితిని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ఏ. శ్రుతి, రైతులకు తగిన సూచనలు అందించారు. పంట నష్టం పై పటిష్ఠమైన నివేదిక సిద్ధం చేసి, ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా, ప్రభుత్వం అందించే పంట నష్టం పరిహారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు తమ భూముల్లో తగిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని, అదనపు నీటిని తొలగించేందుకు నల్లాలు నిర్మించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.ఈ పరిశీలనలో రాజంపేట మండల ఏఈవోలు, స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. వర్షపాతం ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పరిశీలనలు జరిపి, మరింత సమాచారం సేకరించాలని నిర్ణయించారు.

## రాజంపేటలో బందోబస్తు పరిశీలించిన సీఐ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను సీఐ సంపత్ పరిశీలించారు. రాజంపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని ప్రభుత్వ పాఠశాల వద్ద శనివారం బందోబస్తు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ సంపత్ మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు, టీ సెంటర్లు, ప్రజలు గుంపులుగా ఉండే వ్యాపార సముదాయాలు పరీక్ష సమయంలో మూసి వేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో రాజంపేట ఎస్సై పుష్పరాజ్.పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పాత కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ప్రాధాన్యత

### - ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్

**సూర్య- బాన్సువాడ ప్రతినిధి**



బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న పాత కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకుపోవడానికి తాము ఎప్పుడు సిద్ధమేనని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. వర్నికి చెందిన ఓ నాయకుడు గతంలో ఇసుక వ్యాపారం చేసి రూ. కోట్లు దోచుకున్నాడని 10 సంవత్సరాల నుంచి ఇసుక వ్యాపారం లేకపోవడంతో కొంతమందితో కలిసి లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారని, ఆయన సారథ్యంలో అందరం కలిసి పని చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో అందరికీ సమన్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ లో ఉన్న కార్యకర్తలు అందరికీ అభివృద్ధి పనులు ఇస్తామని, ఓ వర్గం కార్యకర్తలు అభివృద్ధి పనులు కావాలని ముందుకొస్తే ఇవ్వడానికి సిద్ధమే అన్నారు. ఈ కార్యక్రమంలో నార్ల సురేష్, కాలేక్, నార్ల నందకిషోర్ మధుసూదన్ రెడ్డి, రాజు, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా చిన్నారులకు టీకాలు వేయించాలి

**సూర్య- బిక్కనూర్**



చిన్నారులకు క్రమం తప్పకుండా ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు టీకాలు వేయించాలని, వైద్యురాలు దివ్య సూచించారు. శనివారం మండలంలోని రామేశ్వర్ పల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో ఇమ్యునేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు చిన్నారులకు నెలవారి టీకాలను ఆమె దగ్గర ఉండి వేయించారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే సమయానుకులంగా అన్ని రకాల టీకాలను వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది యశోద, ఆశా కార్యకర్తలు సిబ్బంది ఉన్నారు

## ఇందూర్ తిరుమలలో జరిగే స్వామి వారి కల్యాణానికి - సీఎం హాజరు

**సూర్య - మోపాల్**



నిజమాబాద్ జిల్లా మోపాల్ మండలం, నర్సింగ్ పల్లిలో గల ఇందూర్ తిరుమల వార్షిక బ్రమ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం జరిగే స్వామి వారి కల్యాణానికి, సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని ఆలయ ప్రతినిధులు తెలిపారు. ఈ విషయమై భద్రత ఏర్పాట్ల గురించి అధికారులు, పోలీసులు చర్చిస్తున్నట్లు సమాచారం.



## లింగంపేట్ నయాబ్ తహసీల్దార్ బదిలి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ నయాబ్ తహసీల్దార్ సంగమేశ్వర్ బదిలీ అయ్యారు.ఆయన బాన్సువాడ తహసీల్ కార్యాలయం ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో లింగంపేట్ తహసీల్ కార్యాలయానికి బదిలి పై వచ్చిన సంగమేశ్వర్ అతి తక్కువ కాలంలో లింగంపేట్ తహసీల్ కార్యాలయంలో బాధ్యతగా విధులు నిర్వహించారు.లింగంపేట్ తహసీల్ కార్యాలయ రూపురేకలు మార్చి,విధి నిర్వహణలో కార్యాలయమే తన కుటుంబంల పనిచేస్తూ సిబ్బందికి విధులు బాధ్యతలు నేర్పి సిబ్బందితో స్నేహభావంగా ఉంటు నిజాయితీకి మారుపేరుగా నిలిచి ప్రజల,సిబ్బంది మన్ననలు పొందారు.అతని స్థానంలో ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేసిన రాందాస్ బదిలీపై లింగంపేట్ డిప్యూటీ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.

## ఘనంగా అటవీ దినోత్సవం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**సూర్య -గాంధారి**



గాంధారి మండలం లోని రాంపూర్ గడ్డ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అటవీ దినోత్సవం సందర్భంగా రాంపూర్ గడ్డ లో ఉన్న నర్సరీ లో మండల ఫారెస్ట్ అధికారిణి హేమచందన విద్యార్థుల కు అడవుల గురించి అవగాహన కల్పించారు . మండల ఫారెస్ట్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవులు ప్రాముఖ్యత గురించి వివరించారు. అటవీ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అడవుల ప్రాముఖ్యత విద్యార్థుల కు తెలియజేయడం జరిగింది అని ఆమె పేర్కొన్నా రు.అడవులు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహనా కల్పించారు.భవిష్యత్ తరాలకు అడవుల యొక్క ఆవశ్యకతను తెలియజేసా రు.అడవులు మనకు స్వచ్ఛమైన గాలి,వర్షలు సకాలంలో పడడానికి సహా యపడతాయి అని నెలకొతాను నివారిస్తాయి. వన్య ప్రాణులకు ఆవాసం, వాతావరణ సమతుల్యత కు తోడ్పాడతాయి. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణన్ని రక్షించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మొజ్జం అలీ ఖాన్, ఫారెస్ట్ అధికారిణి అరుణ, ఫారెస్ట్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగం సాధించిన వండ్రికల్ తాండ వాసి

**సూర్య -గాంధారి**



గాంధారి మండలం లోని వండ్రికల్ తాండ కు చెందిన బస్సి రాజేందర్ ఇటీవల మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ (A. E)పరీక్ష లో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ తన మొదటి పోస్టింగ్ రాజంపేట మండలం లో నియమించారాని పేర్కొన్నారు.మిషన్ భగీరథ అనేది తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ఒక ప్రతిష్టత్మక పథకం అని ఆయన తెలిపారు.ఇది రాష్ట్రము లోని ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించడానికి ప్రవేశ పెట్టిన పథకం అని ఆయన తెలిపారు .ఈ సందర్బంగా గ్రామ ప్రజలు మరియు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అందరు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.

# పోచారంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదే లేదు

## - యూత్ అధ్యక్షులు శశికాంత్

**సూర్య- బాన్సువాడ ప్రతినిధి.**

రాష్ట్ర వ్యవసాయ సలహాదారు లు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, బీర్కూరు మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు మియాపూర్ శశికాంత్ అన్నారు. శనివారం బీర్కూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.బీర్కూరు మండలం దామరంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎక్బల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారని, ఆయన మృతి అందరికీ తీరనిలోటేనన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా



ఉంటామని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్ని విధాలుగా ఆయన కుటుంబా నికి అండగా ఉంటారన్నారు. మల్లాపూర్ గ్రామని కి చెందిన ద్రోణవల్లి సతీష్,పోచారం శ్రీనివాస్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని, 40 సంవత్సరాలు పోచారం అనుచరుడుగా ఉండి అన్ని విధాల లబ్ధి పొంది వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. సీనియర్ నాయకులు ఇక్బాల్ మరణిస్తే దాన్ని రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. టెండర్ పూర్తయిన పనులను ఎమ్మెల్యేకు ఆపే అధికారం ఉంటుందా.. లేనిపోని ఆరోపణలు చేస్తూ పోచారంపై బురద చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ ప్రకాష్, మాజీ సర్పంచ్ సానేపు గంగారం, మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, యూత్ అధ్యక్షులు మియాపూర్ శశికాంత్ , ఆరిఫ్, కోరిమే రఘు, బుద్ధ రాజు, లాడేగాం గంగాధర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ఎంసెట్,నీట్ పరీక్ష కరపత్రాల ఆవిష్కరణ

## -టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

తెలుగు నాడు విద్యార్థి సమైక్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంకా పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం ఉచిత నమూనా ఎంసెట్ నీట్ పరీక్షను ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఒకటి గంటల వరకు వీఆర్కే అకాడమీలో నిర్వహిం చడం జరుగుతుందని దానికి సంబంధి ంచిన కరపత్రాలను టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జలిగామ శ్రీకాంత్ లు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల సాధన కోసం పోరాటాలు చేయడమే కాకుండా, విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహనను,భయాన్ని



తొలగించడం కోసం నిర్వహించడం జరుగుతుందని,పరీక్ష అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం 100 మినిట్స్ 100 షార్ట్ కట్స్ అనే కార్యక్రమాన్ని గణిత అధ్యాపకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరుగుతుం దని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించు కోవాలని అన్నారు.ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాప కులు జాలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంటర్మీ డియట్ పరీక్షా విధానానికి, ఎంసెట్,నీట్ పోటీ పరీక్షల విధానానికి చాలా వ్యత్యాసం ఉంటుందని మంచి ర్యాంకు సాధిస్తేనే మంచి కళాశాలలో ఇంజనీరింగ్ మెడిసిన్ పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది ఈ పరీక్షలు రాయడం ద్వారా విద్యార్థులకు ప్రశ్నాపత్రం పైన అవగాహన ఏర్పడుతుందని అన్నారు.పోటీ పరీక్షల్లో ప్రస్తుతం రాసే వారి సంఖ్య లక్షల్లో ఉందని అందుబాటు లో ఉన్న సీట్లు వేలల్లో మాత్రమే ఉన్నాయని, సరియైన ప్రణాళికతో ముందుకు వెళితే విజయాన్ని సాధించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో రవళి సంధ్య ప్రసన్న రజిని వసంత సంతోష ప్రవళిక లు పాల్గొనడం జరిగింది.

# తై బజార్ మేకల సంత బహిరంగ వేలం

## మున్సిపల్ కమిషనర్

**సూర్య కామారెడ్డి టౌన్**



2019 సంవత్సరం తెలంగాణ పురపాలక సంఘం చట్టం ప్రకారం సంబంధిత రూల్ ప్రకారం 2025- 26 సంవత్సరంనకు ఒకటి నాలుగు 2025 నుండి 31-3-2026 వరకు ఈ క్రింది షెడ్యూల్లోని అంశములపై గత సంవత్సరం విధించిన రేట్ల ప్రకారం రోజువారి ఫీజులు వసూలు చేసుకుని హక్కు కలదు తేదీ 26 36 -03-2025 బుధవారం ఉదయం 10 గంటలకు కామారెడ్డి పురపాలక సంఘం కార్యాలయంలో ప్రత్యేక అధికారి మరియు అదనపు కలెక్టర్ కామారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కానీ లేదా వారి ఆధ్వర్యంలో అధికారులు పొందిన వారిచే బహిరంగ వేలం జరుగుతుందని వారు తెలిపారు. ఈ వేలం నందు పాల్గొనదలచిన వారు ఈ క్రింది షెడ్యూల్లో నిర్ణయించిన సాల్వెన్సీ ధృవపత్రాలు పొంది ధనవత్వమును డిడి రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా తెలిపారు. అనర్హులు వేలం నిబంధనలు మొదలుకు వివరములు కార్యాలయంలో పని వేలల్లో తెలుసుకోవచ్చునని ఈ ప్రకటనలో ప్రచురించుటకు సమర్పించినైనది.

# పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారం తహసిల్దార్ వెంకటరమణ, ఎస్సై వినయ్ కుమార్, ఎంఈఓ సక్కీ అశోక్ పరిశీలించారు. ఈనెల 21 న పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా రెండవ రోజైనా శనివారం మండలంలో గల ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఎస్సై వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా కష్టపడి చదివి పరీక్షలు రాస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

# రుణమాఫీ జరిగే విధంగా చూడండి

## - 63వ మహాజన సమావేశంలో రైతుల వినతి...

**సూర్య- నవీపేట్**




మండలంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బినోల 63వ మహాజన సభ సమావేశం మగ్గరి హన్మండ్లు అధ్యక్షతన శనివారం నిర్వహిం చారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ అర్హులైన రైతులందరికీ అందించాలని రైతుబంధు పూర్తిస్థాయిలో రైతుల ఖాతాలో జమ చేయాలని రైతులు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. సంఘ సీఈఓ రమేష్ సంఘం యొక్క లావాదేవీలను, లాభనష్టాలను, ఖాతాను చదివి వినిపించ డం జరిగింది. అనంతరం సమావేశంలో కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది. సంఘం యొక్క ఆర్థిక లావాదేవీలను ఆమోదించ డం, 2025-26 ఆర్థిక సంవత్సరం సంఘం యొక్క బడ్జెట్ అంచనా, బడ్జెట్ రూపొందించి ఆమోదించడం జరిగింది. నారాయణపూర్ లో నూతన ంగా ఎరువుల గిడ్డంగి నిర్మించుటకు తీర్మానించడం జరిగింది. 2023- 24 ఆర్థిక సంవత్సరం ఆడిట్ నందు చూపించినటువంటి లోపాల పట్టిక లను సమాధానపరుచుతూ తీర్మానం చేయడం జరిగింది. 2025 రబీ సీజన్ కు సంఘ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ఇన్చార్జిలను నియమి స్తూ తీర్మానించడం అయినది. రుణమాఫీ రాని సభ్యులకు రుణమాఫీ పూర్తయ్యేలా చూడాలని జిల్లా సహకార అధికారికి నివేదించడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాజా ఆశముద్దీన్ పాలకవర్గ సభ్యులు అంజా గౌడ్, విజయ్, ప్రదీప్ రావు, బాల్ చందర్, కాసర్ల లక్ష్మి, సంపూర్ణ మరియు సంఘ సిబ్బంది వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### లింగంపేట్ తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ నూతన తహసిల్దార్ సురేష్ ను పోల్కంపేట్ కాంగ్రెస్ నాయకు లు మర్యాద పూర్వకంగా కలిసారు.శనివారం తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టి ఆయనను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానించినవారు మండల కోఆర్డినేటర్ సభ్యులు మణిగిరి నాగరాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు కలాలి అజయ్ గౌడ్,యూత్ అధ్యక్షులు తలారి సాయిబాబా,ఇందిరమ్మ కమిటి సభ్యులు అజయ్ ఉన్నారు.

# నీలా లో మంగళవారం హనుమాన్ స్వాముల మండల భిక్ష

**సూర్య రెంజల్**

మండలంలోని నీలా గ్రామంలోని పెద్ద హనుమాన్ ఆలయం వద్ద మంగళవారం రోజున మండలంలోని హనుమాన్ స్వాములకు మండల మహా భిక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. ఉదయం నుండి హనుమన్ ఆలయం వద్ద గణపతి గౌరమ్మల అభిషేకం, శ్రీరాముల వారి అభిషేకం, ఆంజనేయ స్వామి అభిషేకం, 21సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామీజీల ప్రవచనాలను కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. మహా భిక్ష కార్యక్రమానికి విచ్చేస్తున్నటువంటి హనుమాన్ మాల ధారణ స్వాములకు స్వాగతం పలికేందుకై గ్రామ పెద్దలు, మహిళలు, యువతి, యువకులు మహిళామూర్తులు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ శోభాయాత్రలో పాల్గొనాలని కోరారు. ఇట్టి మహా బిక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హనుమాన్ సేవా సమితి స్వాములు కోరారు.

# పీఎం కుసుమ్ పై అవగాహన సదస్సు

## -ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లాలోని స్థానిక కళాభారతి ఆడిటోరియంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్య ంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న పీఎం కుసుమ్-A యోజనపై అవగాహన సదస్సు శనివారం రోజున నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పీఎం కుసుమ్ పథకంపై పూర్తి వివరాలతో పాటు, సబ్సిడీ మరియు రుణాలపై రైతులకు అవగాహన కల్పించారు. సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా రైతులు విద్యుత్ ఉత్పత్తిదారులుగా మారి ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఈ పథకంలో ఉందని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, కామారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రావణ్ కుమార్ డివిజనల్ ఇంజినియర్ (టెక్నికల్) ప్రభాకర్ తెలంగాణ రెడ్ కో విభాగం నుండి జగదీప్ రామ్ మరియు అరుణ్ లీడ్ బ్యాంకు మేనేజర్ రవికాంత్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్లు మరియు ఇతర సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.ఈ సదస్సుకు పీఎం కుసుమ్ పథకంలో రిజిస్టర్ అయిన 40 మంది రైతులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. బ్యాంకు రుణాలు పొందడం, సబ్సిడీ ప్రయోజనాలు పొందే విధానంపై స్పష్టత పొందారు. పథకంలో భాగస్వాములుగా మారి తమ ఆర్థిక స్థితిని మెరుగుపరుచు కోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో రైతుల నుండి వచ్చిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానాలు ఇచ్చి, పథకం సౌకర్యాలను వాడుకోవాలని కోరారు.

# బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

**సూర్య- నవీపేట్:**




మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో సాధన ఎన్జీవోస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన, బాలల లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా నిర్మూలన పై స్థానిక అధికారులు, అంగన్వాడీ టీచర్స్ తో కలిపి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ కుమార్ మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో బాలలు, మహిళలపై అనేక అరాచకాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని వాటి నిర్మూలన కోసం ప్రజలందరూ చైతన్యవంతులు కావలసిన అవసరం ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండని వారు బాల్యవివాహాలు చేసుకోరాదని, బాల్య వివాహాలు చేసుకోవ డం వల్ల జీవితంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంద న్నారు. ముఖ్యంగా ప్రసవ సమయంలో ప్రాణానికి కూడా ముప్పు ఉండవచ్చని తెలిపారు. యువత చెడు వ్యసనా లకు బానిసలైతు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్, బాల్యవివా హాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, పిల్లల రక్షణ కోసం వారి సమస్యలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. వివిధ హెల్ప్‌లైన్ నంబర్లు 100, 1098 ,181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లలు మొబైల్ ఫోన్ ఎక్కువగా వాడకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి, తహసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో నాగనాథ్, రాధా లక్ష్మి, పుష్ప, స్వప్న, మధుసూదన్, చరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు సువర్ణ అవకాశం**

**- ఈ నెల 31లోగా చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తింపు**

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిది**

అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం నూతన నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్. ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తును అధికారులు పరిశీలించి వెంటదివెంట అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని అన్నారు. అనదికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ఫ్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 31వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ఆరోగ్యశాఖ సబ్ సెంటర్ నిర్మాణానికి స్థలం కేటాయించిన గ్రామ పెద్దలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి భూమిని కేటాయించినట్లుగా గ్రామ పెద్దలు శనివారం సమావేశం నిర్వహించి, ఆరోగ్య శాఖ అధికారికి, గ్రామపంచాయతీ సెక్రటరీ సునంద గారి ద్వారా తీర్మానం చేశారు. గత మూడు సంవత్సరాల క్రితం గ్రామానికి సబ్ సెంటర్ మంజూరైనప్పటికీ స్థలం ఇవ్వకపోవడంతో నిర్మాణం జరగలేదు. దీంతో అధికారులు ఎప్పటికప్పుడు గ్రామ పెద్దలను అడగడంతో ఎట్టకేలకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పక్కన శివాజీ విగ్రహానికి దగ్గరలో సబ్ సెంటర్ నిర్మాణానికి స్థలం కేటాయించారు. ఇట్టి స్థలంకు సంబంధించి గ్రామ పంచాయతీ తీర్మానం కాపీని సెక్రటరీ ద్వారా ఏఎన్ఎం లలితకు అందజేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి పడగెల రాజేశ్వరరావు ,మాజీ ఎంపీపీ గైని నాగేశ్వర్, పద్మాజివాడి సింగల్ చైర్మన్ గంగాధర్, గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ k దత్తు రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుంకర నరసింహులు, గ్రామ పెద్దలు వెంకట్ నర్సు బాలయ్య, తీపిర్శెట్టి బాలచంద్రం, ఈదులయ్య గంగాధర్, సంగయ్య సంగజాడ భాస్కర్, తిపిరిశెట్టి హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## బోరు బావిలో సింగల్ ఫేస్ మోటర్ బిగింపు

**- పరిశీలించిన ఎంపిఓ అతి నారపు ప్రకాష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామంలో నీటి ఏద్దడి నివారణకై గ్రామస్థులకు త్రాగునీరు సరఫరా చేయడం కొరకు శనివారం చేతి పంపు బోరుబావిలో సింగల్ ఫేస్ మోటార్ బిగించినట్లు ఎల్లారెడ్డి ప్రత్యేక అధికారి ఎంపీడి ఓ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు త్రాగునీర వృధా చేయకుండా వినియోగించుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు పరికరాల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలో శనివారం దివ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మార్వో శివ ప్రసాద్ దివ్యాంగ పిల్లలకు వారికి కావలసిన పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలనే ఉద్దేశంతో వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం అలిన్కో సంస్థ నుండి వచ్చిన పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కిరణ్ కుమార్, ఎంఈఓ రాజా గంగా రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పద్మావతి, భబిత, స్పెషల్ ఎడ్యుకేటర్ శ్యామ్ రాజ్, ఐ ఆర్ బి మహేందర్ దివ్యాంగులు ఉన్నారు.

## ఉన్నత విద్యపై పాఠశాల విద్యార్థులకు ప్రేరణ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్థులు శనివారం నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం మీకు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో ఐదవ రోజు పోచారం గ్రామంలో ఉన్నత విద్యపై విద్యర్థులకు అవగాహస కల్పించారు. అనంతరం గ్రామంలో రైతులకు మట్టినమూనా సేకరణ, భూసార పరీక్షల ఆవశ్యకత గురించి వివరించారు. ఇందులో భాగంగా విద్యర్థులకు ఉన్నత విద్యా ప్రాముఖ్యత, ఏ పై చదువుల పట్ల సూచనలు, మార్గ దర్శకత్వం, విద్యార్థులకు వారి భవిష్యత్తును మెరుగు పర్చుకోవడానికి అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సురేందర్, ఎంపీడీవో ప్రభాకర్ చారి, మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, కార్తీక్, సంతోష్ కుమార్, డాక్టర్ అనిల్ రెడ్డి, డాక్టర్ రేవంత్, డాక్టర్ శివాని, డాక్టర్ ఉపేంద్ర, 127 మంది వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య రాజంపేట**

కామారెడ్డి సర్కిల్ పరిధిలోని 33 కెవి చిన్న మల్లారెడ్డి ఫీడర్‌లో నిర్వహించే విద్యుత్ పనుల కారణంగా తేదీ: 23.03.2025 (ఆదివారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. ఈ కారణంగా నరసన్నపల్లి, చిన్న మలారెడ్డి, రాజంపేట సబ్స్టేషన్ పరిధి గ్రామాలు మరియు కామారెడ్డి పట్టణంలోని పాత సాయిబాబా గుడి నుండి శివాలయం ప్రాంతం వరకు విద్యుత్ నిలిచిపోతుంది. అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ TGNPDCL, కామారెడ్డి టౌన్-2 తెలిపారు. కావున ప్రజలు ఈ తాత్కాలిక అంతరాయాన్ని గమనించి, సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణాల్లోని నిరుపేద యువతి యువకులకు అవకాశం కల్పించాలి

**సూర్య కామారెడ్డి**



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వొ ఎస్ డి విద్యసాగర్ గారిని కలిసి శనివారం రోజు రాజు యో వికాస్ పథకాన్ని అగ్రవర్ణాల్లోని పేదలకు వర్తింపజేయాలని వర్తింపజేసే విధంగా ప్రభుత్వ పెద్దల దృష్టికి గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి మా తరఫున తెలియజేయాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ విషయం పైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి దృష్టికి తీసుకెళ్తానని ఓ ఎస్ డి విద్య సాగర్ తెలిపారు. ఈ యొక్క పథకాన్ని కులం ఆధారంగా కాకుండా పేదరికం ఆధారం తీసుకొని అగ్రవర్ణాల నిరుద్యోగులు అందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి గుర్రం పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని యువత సద్విని చూసుకోవాలి

**సూర్య లింగంపేట్**



రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పోల్కంపేట్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు సాజిత్ ఖాన్ అన్నారు. ఆయన శనివారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగులు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ పథకం అర్హులైన నిరుద్యోగులకు వర్తిస్తుందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం యువత అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే రాజీవ్ యువ వికాస్ స్కీం చేపట్టిందని పేర్కొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సునీల్ రెడ్డి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని ఏలేటి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుమారుడు చిన్నారెడ్డిని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అదే గ్రామంలోని ప్రసాద్ అనే వ్యక్తి మరణించడంతో ఆయన కుమారుడైన ప్రమోదు ను వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈయన వెంట జాగిరియాల చరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## సన్ వే పాఠశాలలో వీడ్కోలు సంబరాలు నిర్వహణ..

**సూర్య, బీర్కూర్**



సన్వే పాఠశాలలో శనివారం రోజు వీడ్కోలు సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్షాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని ప్రతి సంవత్సరం మా పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థులు ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. పలు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ పరమేశ్వర్ ఉపాధ్యాయులు హనుమంతరావు, రాము, ఫణీంద్ర పాల్గొన్నారు.

## డీఎస్పీని సన్మానించిన మాజీ జెడ్పిటిసి

**- ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి**

**సూర్య నాగిరెడ్డిపేట్**



ఎల్లారెడ్డిలో గత మూడు సంవత్సరాలుగా డీఎస్పీగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన డీఎస్పీ శ్రీనివాసులును శనివారం హైదరాబాద్ లోని డీఎస్పీ నివాసం లో స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డిలో శాంతి భద్రతల పరిరక్షణకు డిఎస్పి శ్రీనివాసులు ఎంతో కృషి చేశారని, ప్రజలకు ఇబ్బంది లేకుండా రాత్రి పగలు పని చేసిన డీఎస్పీని అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ క్యాంపులు ప్రారంభం

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఒకటి, రెండవ, మూడవ యూనిట్ల ఆధ్వర్యంలో వేసవి కాల ప్రత్యేక శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే కిష్టయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ శిబిరం ఈ నెల 22 నుండి 28 వరకు, ఏడు రోజులు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాశి వనంలో నీటి గుంతల తవ్వకం, పచ్చదనం పరిశుభ్రత లాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ సమన్వయకర్త విశ్వప్రసాద్, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ జయప్రకాష్, ఆర్థిక శాస్త్ర విభాగాదిపతి లెఫ్టనెంట్ డాక్టర్ ఏ సుధాకర్, ఎన్ఎస్ఎస్ మొదటి యూనిట్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పి రాజగంభీర్ రావు, రెండవ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, మూడో యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి శారద, వాలంటీర్లు పాల్గొన్నారు.

